
# హీరో నితిన్‌కు స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపిన

## 'రాబిన్‌హుడ్' టీమ్

టాలీవుడ్ హీరో నితిన్ , వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ . భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే నేడు నితిన్ పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపారు మేకర్స్. ఈ సినిమా నుంచి నితిన్‌కు బర్త్‌డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్‌లో నితిన్ కమాండర్ గెటప్‌లో మాస్ లుక్‌లో అలరిస్తున్నాడు. అయితే నితిన్ ఈ సినిమాలో దొంగగా కనిపించబోతున్నాడు. నటకిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.
ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫర్ కాగా.. ప్రవీణ్ పూడి ఎడిటర్. రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ కీలకపాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నితిన్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని సంజయ్‌దత్ ఈ సినిమాకు తీసుకున్నట్లు టాక్




నడుస్తుంది. దీనిపై చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.



## 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' దర్శకుడితో సందీప్ కిషన్ కొత్త సినిమా..

## టైటిల్ ఏంటంటే?



'ఊరుపేరు భైరవకోన' సినిమాతో ఈ ఏడాది హిట్ కొట్టాడు టాలీవుడ్ హీరో సందీప్ కిషన్. వి.ఐ.ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఫిబ్రవరి 16న విడుదలై రూ.40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు సందీప్. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' 'మిషన్ ఇంపాసిబుల్' లాంటి సూపర్ హిట్ సినిమాలు తీసిన స్వరుప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమాకు వైబ్ అని టైటిల్ పెట్టాగా.. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. వైబ్ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఫ్రెండ్షిప్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. మనం చాలా మందిని కలుస్తాము, కొంతమందిని ,మర్చిపోతాం, కొంతమందిని గుర్తుంచుకుంటాం, కొంతమంది కోసం మాత్రమే పోరాడతాం. కొంతమంది స్నేహితులు మాత్రం నీ కోసం ఫైట్ చేయడానికి రెడీగా ఉంటారు అంటూ ఈ పోస్టర్ కింద మేకర్స్ రాసుకోచ్చారు. ఇక ఈ సినిమాను మళ్ళీరావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద.. లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నాడు.

## పవన్ కల్యాణ్ బ్లాక్ బస్టర్ టైటిల్‌తో వస్తున్న నితిన్.. ఇంట్రెస్టింగ్‌గా ఫస్ట్ లుక్ పోస్టర్



టాలీవుడ్ హీరో నితిన్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు నితిన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అయితే నితిన్ బర్త్ డే సందర్భంగా తాను నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్ నుంచి టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమా తమ్ముడు అనే టైటిల్‌తో వస్తుండగా.. ఈ చిత్రానికి 'వకీల్ సాబ్' ఫేమ్ వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నాడు.
ఇక తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ లోగో విడుదలైంది. ఇక ఈ పోస్టర్‌లో నితిన్ మాస్ లుక్‌లో అదరగొడుతున్నాడు. ఇక ఈ పోస్టర్ గమనిస్తే.. నితిన్ బస్‌పై కూర్చొని సుబ్రమణ్య స్వామి ఆయుధం పట్టుకుని కనిపిస్తున్నాడు. ఇక నితిన్ గత చిత్రాలకు భిన్నంగా.. చాలా క్రియేటివ్‌గా ఇ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నాడు.

## మీ హద్దుల్లో మీరుంటే మంచిది.. దాన్నే నిజం అనుకుంటే ఎలా?

## : రాశీఖన్నా



'తెరపై కనిపించేవన్నీ నిజాలు కావు. కేరక్టర్ పండించే క్రమంలో సాటి నటుడితో కాస్త క్లోజ్‌గా ఉంటాం. అది వృత్తి ధర్మం. దాన్నే నిజం అనుకుంటే ఎలా?' అంటూ చిరుబురులాడింది ఢిల్లీ భామ రాశీఖన్నా. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'యోధ' చిత్రం ఇటీవలే విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాలో సిద్ధార్థ్‌మల్హోత్రతో రాశీఖన్నా స్క్రీన్ కెమిస్ట్రీపై బాలీవుడ్ మీడియాలో తీవ్రమైన చర్చ నడుస్తున్నది. కొందరు నెటిజన్స్ అయితే, వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్టు రాసేస్తున్నారు. తాజాగా ఈ వ్యవహారంపై రాశీఖన్నా స్పందించింది. నేను ఇంట్రావర్ట్. సిద్ధార్థ్ మల్హోత్రా కూడా ఇంట్రావర్ట్. ఇద్దరివీ త్వరగా కలిసే మనస్తత్వాలు కావు. ఇద్దరం ఢిల్లీకి చెందిన వారమే. దాంతో మా ప్రాంతం గురించి మాట్లాడుకునేవాళ్లం. అది కూడా అరుదుగానే. పైగా మేమిద్దరం పరిచయస్తులం కూడా కాదు. ఇక కెమెరా ముందుకొస్తే పాత్రోచితంగా నటించడం మా బాధ్యత. 'యోధ'లో కథ అవసరం మేర నటించాం. తెరపై మా ఇద్దరి కెమిస్ట్రీ బావుందంటే, బయట కూడా అలాగే ఉంటాం అని కాదు. మా హద్దులు మాకు తెలుసు. మీ హద్దుల్లో మీరుంటే మంచిది' అంటూ ఘాటుగా స్పందించింది రాశీఖన్నా.

# మేడమ్ టుస్సాడ్స్‌లో బన్నీ మైనపు బొమ్మ..

## మ్యూజియంకు క్యూ కట్టిన ఇన్‌ఫ్లూయెన్సర్స్

'పుష్ప'తో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్న అల్లు అర్జున్, ఆ సినిమాతోనే ఉత్తమనటుడిగా జాతీయ అవార్డును అందుకొని, తెలుగులో ఆ క్రెడిట్ సాధించిన తొలి హీరోగా నిలిచారు. ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం అభిమానులకు ఆయన ఐకాన్ స్టార్. ఇప్పుడు బన్నీ కీర్తికిరీటంలోకి మరో కలికితురాయి వచ్చి చేరింది. ప్రపంచప్రఖ్యాతి చెందిన వారి మైనపు బొమ్మలను ఏర్పాటు చేసే ప్రతిష్టాత్మక మ్యూజియం దుబాయ్‌లోని బ్లూ వాటర్స్ దగ్గర ఉన్న మేడమ్ టుస్సాడ్స్. ఆ మ్యూజియం వారు టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ మైనపు బొమ్మను తమ మ్యూజియంలో ఏర్పాటుచేశారు.
ఈ బొమ్మను చూడటానికి మీడియా వారితోపాటు ఎంతోమంది ఇన్‌ఫ్లూయెన్సర్స్ మ్యూజియంకు లైన్ కట్టారు. ఈ మైనపు బొమ్మ పర్‌ఫెక్ట్‌గా రావడానికి అల్లు అర్జున్ నుంచి 200 రకాల కొలతలను సేకరించామని సంస్థ జనరల్ మేనేజర్ తెలిపారు.
ఈ మ్యూజియంలో మైనపుబొమ్మ ఏర్పాటు చేయడం పెద్ద గౌరవం అని, ఈ గౌరవం పొందిన తొలి సౌత్ ఇండియన్ నటుడు అల్లు అర్జునే అని వారు తెలిపారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ కూడా తన మైనపు బొమ్మను సందర్శించి, నిజంగా తనను తాను అద్దంలో చూసుకుంటున్నట్టు ఉందని, రియలిస్టిక్‌గా చేశారని సంస్థవారిని ప్రశంసించారు.



## రౌడీ హీరోది ప్రేమ వివాహమేనట!



ఏ విషయంలోనైనా సరే సూటిగా తన అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తారు అగ్ర హీరో విజయ్ దేవరకొండ. దాపరికం లేకుండా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడటం ఆయన నైజం. ప్రస్తుతం విజయ్ దేవరకొండ తన తాజా చిత్రం 'ఫ్యామిలీస్టార్' ప్రమోషన్ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా తమిళనాడులో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో సినిమా విశేషాలతో పాటు తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలపై విజయ్ దేవరకొండ మాట్లాడారు. పెళ్లి గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ 'నేను ప్రేమ వివాహమే చేసుకుంటా. పెళ్లి చేసుకొని తండ్రి కావాలని ఉంది. అయితే నా పెళ్లికి ఇంకా టైముంది. నేను పెళ్లాడబోయే అమ్మాయి నా పేరెంట్స్‌కు తప్పకుండా నచ్చాలి' అన్నారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. తమిళంలో కూడా కొన్ని కథలు విన్నానని, త్వరలో ఆ సినిమాలు కార్యరూపం దాల్చుతాయని విజయ్ దేవరకొండ తెలిపారు. తమిళనాడులో ఈ సినిమాను 250 థియేటర్లలో పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్ బ్లాక్ బస్టర్ టైటిల్‌తో వస్తున్న నితిన్..

## ఇంట్రెస్టింగ్‌గా ఫస్ట్ లుక్ పోస్టర్

టాలీవుడ్ హీరో నితిన్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు నితిన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అయితే నితిన్ బర్త్ డే సందర్భంగా తాను నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్ నుంచి టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టాలీవుడ్ హీరో నితిన్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు నితిన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అయితే నితిన్ బర్త్ డే సందర్భంగా తాను నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్ నుంచి టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమా తమ్ముడు అనే టైటిల్‌తో వస్తుండగా.. ఈ చిత్రానికి 'వకీల్ సాబ్' ఫేమ్ వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నాడు.
ఇక తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ లోగో విడుదలైంది. ఇక ఈ పోస్టర్‌లో నితిన్ మాస్ లుక్‌లో అదరగొడుతున్నాడు. ఇక ఈ పోస్టర్ గమనిస్తే.. నితిన్ బస్‌పై కూర్చొని సుబ్రమణ్య స్వామి ఆయుధం పట్టుకుని కనిపిస్తున్నాడు. ఇక నితిన్ గత చిత్రాలకు భిన్నంగా.. చాలా క్రియేటివ్‌గా ఇ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నాడు.



**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com